ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 24.04.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భూములకు సంబంధించిన అన్ని సమస్యలకు భూ భారతిలో పరిష్కారం లభిస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
2. కాశ్మీర్ లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకులను స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
3. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దులో భద్రతా బలగాలు – మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు.
4. రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

-----------------------

**PONNAM PRABHAKAR**

భూములకు సంబంధించిన అన్ని సమస్యలకు భూ భారతిలో పరిష్కారం లభిస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు లో మంత్రి మాట్లాడారు . భూమి అంటేనే ఆత్మగౌరవం అని, అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామన్నారు. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు ఉత్పన్నమయినట్లు సుమారు 30 లక్షల మంది పిటీషన్లు పెట్టుకున్నారని తెలిపారు. ఆ

సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూ భారతి చట్టం పై రైతులందరూ అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.

**(పిటీసీ)**

------------------------------

**JUPALLY – HELP LINE**

కాశ్మీర్ లో చిక్కుకున్న తెలంగాణ పర్యాటకులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పర్యాటకులకు తగిన సహాయం అందిస్తామని అన్నారు. తెలంగాణ పర్యాటకుల సహాయం కోసం 9440816071, 9010659333, 040 23450368 నెంబర్లతో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామన్నారు. పర్యాటకుల బంధువులు లేదా స్నేహితులు తమ వారి సమాచారం అందించేందుకు , లేదా సహాయం కోసం హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చేయాలని కోరారు.

**(PN)**

**ENCOUNTER _ MULUGU**

ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దులో భద్రతా బలగాలు – మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. కర్రెగుట్టల ప్రాంతంలో గత మూడు రోజులుగా భద్రతా బలగాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో ఈరోజు ఉదయం ధర్మతాళ్లగూడెం వద్ద మావోయిస్టులు , భద్రతా సిబ్బంది మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. మావోయిస్టుల కోసం భద్రతా బలగాల గాలింపు కొనసాగుతోందని అధికార వర్గాలు తెలిపాయి.

**(PTC)**

**CM – CANDLE RALLY**

జమ్ము కశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మ కు శాంతి కలగాలని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఏఐసీసీ ఇంచార్జ్

మీనాక్షి నటరాజన్ , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు, ఎంపీలు, తదితరులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు ఈ సాయంత్రం 5 గంటలకు కొవ్వొత్తులతో ప్రదర్శన ఉంటుందని అధికారిక ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది.

(PN)

**CANDLE RALLY**

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా పలు రాజకీయ పార్టీలు , ప్రజా సంఘాలు గత రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించాయి. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సంతాపం తెలియజేశాయి. హైదరాబాద్ తో పాటు అన్ని జిల్లా కేంద్రాలు , ప్రధాన నగరాలు , పట్టణాల్లో కొవ్వొత్తుల ర్యాలీలు జరిగాయి. హైదరాబాద్ లో బిజేపీ నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆ పార్టీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ , డి. కె అరుణతో పాటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నల్లగొండ , అసిఫాబాద్ లో బీజేపీ , హిందు జాగరణ మంచ్ ఆద్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు.

(PTC)

**CROP INSURANCE**

రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వానాకాలం , యాసంగి సీజన్లలో ఏయే పంటలకు బీమా వర్తింపజేయాలనే అంశంపై అధికారులు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. సచివాలయంలో ఆయన నిన్న వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు , ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు.

**(Desk)**

## DAY PAHALGAM- ALL PARTY MEETING

జమ్మూ కాశ్మీర్ లోని  పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశం సాయంత్రం 6 గంటలకు పార్లమెంట్ భవనంలో జరుగుతుందని అధికార వర్గాలు తెలిపాయి.     రక్షణ మంత్రి రాజ్ నాథ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్  పహల్గామ్ దాడి ఘటన గిరించి వివిధ పార్టీల నాయకులకు వివరిస్తారు. ఈ ఘటన నేపథ్యంలో పాకిస్తాన్ పై తీసుకోవలసిన తదుపరి చర్యల గురించి కూడా ఆయన చర్చిస్తారు.

**NSD**

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని  updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**NALGONDA**

నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజ్ నుండి     నీటిని తీసుకునేందుకు    నిర్మిస్తున్న సుంకిశాల  ఇన్ టేక్   వెల్ పనుల్లో   వేగం పెంచి నిర్దేశించిన గడువు లోగా     పూర్తి చేయాలని  జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి  నిర్మాణ సంస్థను  ఆదేశించారు.  సుంకిశాల ఇన్టేక్ వెల్ ప్రాజెక్టు నిర్మాణ పనులు,  స్టెప్ లైను విస్తరణ పనులను ఆయన పరిశీ లించారు. పనుల్లో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పైపు విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చేయాలని సూచించారు.  రిటైనింగ్ వాల్ శిథిలాల తొలగింపు పనులు వేగంగా పూర్తి చేయాలని   ,  సైడ్ వాల్ పునర్నిర్మాణ డిజైన్లు వెంటనే సమర్పించాలని కోరారు.

(PTC)

**KARIMNAGAR**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా  పంచాయత్ రాజ్ దినోత్సవాన్ని  ఘనంగా జరుపుకుంటున్నారు. గంగాధర మండలం గట్టు భూత్కూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో  మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాము పాల్గొని గ్రామంలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీలలో సమిష్టి కృషితో  అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.

**---------- బైట్.... రాము ----------**

**(ptc)**

**SIRCILLA**

ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వార లభించిన  రుణంతో  కిరాణ దు కాణం నడిపిస్తూ జీవనోపాది పొందుతున్నామని  రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామానికి చెందిన  లబ్ధిదారురాలు  స్మిత ఆకాశవాణి ప్రతినిధికి తెలిపారు.  ముద్ర యోజన పథకం కింద  మొదట 25 వేలు , తర్వాత మరో 50 వేల రూపాయల  రుణం పొంది నట్లు చెప్పారు.

సౌండ్ బైట్ ... స్మిత

పిటిసీ, రాజన్న సిరిసిల్ల

**MAHABOOBNAGAR**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో  17 కోట్ల రూపాయలతో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రాన్ని నెలకొల్పుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న విజ్ఞాన కేంద్రాన్ని స్థానిక అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ... జిల్లా ప్రజలు గర్వపడేలా  విజ్ఞాన కేంద్రాన్ని నెలకొల్పుతున్నట్లు తెలిపారు. కేంద్రం ఏర్పాటుకు ఇప్పటికే 10 కోట్ల రూపాయలు విడుదలయ్యాయన్నారు.

స్ట్రింగర్, మహబూబ్ నగర్

**WEATHER**

రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పగలు వడగాల్పులు , రాత్రివేళల్లో వేడి వాతావరణం నమోదవుతుందని వెల్లడించింది. వడగాలుల నేపథ్యంలో ఆదిలాబాద్ , కొమరం భీమ్ , ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల , పెద్దపల్లి జిల్లాలకు రెడ్అలర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. నిన్న నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని , ఇది సాధారణం కన్నా 3.6 డిగ్రీలు ఎక్కువ అని పేర్కొంది. అధిక ఉష్ణోగ్రతలు , వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం సూచించింది.

**(Desk)**

**IPL T20 CRICKET**

ఐపీఎల్ టి20 క్రికెట్ లో భాగంగా ఈ రోజు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు- రాజస్థాన్ రాయల్స్ జట్లు పోటీ పడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న రాత్రి హైదరాబాద్ లో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు- సన్‌రైజర్స్ హైదరాబాద్ పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 144 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై ఇండియన్స్ 15.4 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి , 146 పరుగులు చేసి విజయం సాధించింది.

NSD

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం.